# తెలివికల దొంగలు

రచన :
శ్రీ రేగులపాటి కిషన్ రావు.

అది అడవి ప్రదేశము. అది రాత్రి సమయము.

హైద్రాబాద్ నుండి వరంగల్ వైపు నల్లని కారు పరుగెత్తి వస్తూవుంది. ఆ కారులో ఇద్దరు వ్యక్తులున్నారు. ఒకాయన పేరు భుజంగరావు, ఇంకొకాయన పేరు ప్రేమసాగర్ రావు. భుజంగ రావు పెద్ద కంట్రాక్టర్. ఆయన కంట్రాక్టులతో అన్యాయంగా లక్షలు సంపాదించాడు. ఆయనకు వరంగల్లో నాలుగు మేడలున్నాయి. ప్రేమ సాగర్ రావు ప్రైవేటుగా డాక్టర్ పని చేస్తు న్నాడు. వారిద్దరు అన్నదమ్ములు.

కంట్రాక్టర్ భుజంగరావు స్వంతకారులో వారానికొకటి రెండు సార్లు ఏదో పని మీద హైద్రాబాద్ వెళ్ళివస్తుంటాడు. కారులేని డాక్టర్ ప్రేమసాగర్ రావు అప్పుడప్పుడు అన్న గారి కారులో హైద్రాబాద్‌కు వెళ్ళి వస్తుం టాడు.

డాక్టర్ ప్రేమసాగర్ రావు సహృదయుడు. రోగులను పీడించి డబ్బులాగాలన్న దురభి ప్రాయం ఆయనకు లేదు. అప్పుడప్పుడు నిరు పేదలకు ఉచితంగా చికిత్సచేస్తుంటాడు.

అకస్మాత్తుగా ఓ పాతికమంది పిస్తోళ్ళుపట్టు కొని పరుగెత్తివస్తున్న కారుముందుకు వచ్చి నిలబడ్డారు.

కారు ఆగిపోయింది.

పిస్తోళ్ళుగురిపెట్టి కారుముందు నిలబడిన ఆ వ్యక్తులు ఎవరు? దొంగలు...దొంగలు... దొంగలు

దొంగల నాయకుడు కారు సమీపమునకు వచ్చి అన్నాడు "మిష్టర్ భుజంగరావు నువ్వు కంట్రాక్టర్‌వు కదూ!"

"అవును"

"నదులపై వంతెనలు కట్టిస్తావు, మేడలు కట్టిస్తావు, రోడ్డువేయిస్తావు. లక్షలు గడిస్తావు. ఇంజనీర్లను డబ్బులో పాతిపెడుతావు అవునా"

"అబద్ధం"

"సమాజం డబ్బుతిని సమాజానికి బలహీన మైన కట్టడాలు కట్టించడం అబద్ధమా? నువ్వు చెక్కుచెదరని మేడల్లో నివసిస్తూ సుఖాలను భవించడం అబద్ధమా?"

"నా తెలివితేటలతో సమాజానికి మేలు చేస్తున్నాను, డబ్బు సంపాదిస్తున్నాను, సుఖా లనుభవిస్తున్నాను"

"సమాజానికి మేలు చేస్తున్నావా? అయితే ఇంజనీర్లకు లంచాలు ఇవ్వడం, సమాజానికి మేలుచేయడంలో ఒక భాగమా?... మిష్టర్ భుజంగం, నువ్వు వెలుగు దొంగవు"

"ఏమిటి నీ అధికప్రసగం. ఎవరుమీరు?"

"నీది మాది ఒకేజాతి. నీదిమాది ఒకేనీతి"

"అంటే?"

"నువ్వు వెలుగుదొంగవు, మేము చీకటి దొంగలం. అందుకే, అందుకే అంటున్నా నీది మాది ఒకేజాతి అని"

"కాదు నాదారిన మీరు నడవడం లేదు. మీది నాది ఒక్కజాతి కాదు...వెళ్ళాలి. దారి ఇవ్వండి"

"నువ్వు అక్రమంగా సంపాదించిన లక్షల్లో నుండి అరలక్ష రూపాయలు మాకందిస్తే నీ దారిన నువ్వు పోవచ్చు, మాదారిన మేము పోతాం"

"ఇవ్వకపోతే" భుజంగరావు కాస్త జంకుతూనే అడిగాడు.

దొంగల నాయకుడు భుజంగరావు తలమీద పిస్తోలు ఆనించి అన్నాడు "ఇవ్వకపోతే, బలవంతంగా తీసుకుంటాం"

"ప్రస్తుతం మీరు కోరినంత డబ్బు నాదగ్గఱ లేదు" భుజంగరావు గొంతు వణికింది.

దొంగలనాయకుడు బుజంగరావు ప్రక్కనున్న క్యాష్ బ్యాగుతీసి చూసాడు. అందులో వందరూపాయలనోట్ల కట్ట ఒకటి కొన్ని పది రూపాయలనోట్లున్నాయి.

దొంగలనాయకుడు వందరూపాయల నోట్ల కట్ట తీసికొని క్యాష్ బ్యాగ్ మూసేసి కారులో పడేసి అన్నాడు "డాక్టర్ ప్రేమసాగర్ రావు నువ్వు క్రిందికి దిగిరా"

ప్రేమసాగర్ రావు కదలక మెదలక అలాగే కూర్చున్నాడు.

దొంగలనాయకుడు "దిగు" అని గర్జించాడు.

"దిగను" ప్రేమసాగర్ రావు ధైర్యంగా అన్నాడు.

"నువ్వు దిగకపోతే నీముందే నీఅన్నను కాల్చి చంపేస్తా" దొంగలనాయకుడు పిస్తోలు గురిపెట్టాడు.

"ఆగు" ప్రేమసాగర్ రావు క్రిందికి దిగుతూ అన్నాడు.

No. 4964

పవర్ వారి మూడు రత్నములు

★ పవర్ స్కూల్ ★ పవర్ స్బ్యూటి

మా ప్రత్యేక తయారింపులు: ★ మాచ్ లెస్ ★ పైలెట్ ★ పవర్ ఇంటర్ లాక్
★ బాలాజీ ఫేన్సీ జెట్టీలు మరియు కలర్ శర్టులు.




ఇవిగో:...

మీకు హాయినిచ్చే

బ్రైట్ లుక్ బ్రేసరీస్



బనియన్లతయారీలలో...ఇదొక అపూర్వ కానుక...

- కెమి బనియన్లు -

—: వివరములకు :— Phone: 20810

POWER HOSIERIES, Tirupur-638 604.

దొంగల నాయకుడు ఠీవిగా నిలబడి భుజంగ రావు ముఖంలోకి చూస్తూ అన్నాడు. ' మిస్టర్ భుజంగం ఈ స్థలాన్ని గుర్తుంచుకో, ముఖ్యంగా ఈ మఱ్ఱిచెట్టును బాగా గుర్తుంచుకో, ఈనాటికి సరిగా ఎనిమిదవ నాడు నలభై వేల రూపాయలు తీసికొని ఇచ్చటికి రా. ఈ మఱ్ఱిచెట్ట తొఱ్ఱలో ఆనాటికి నీకొక లేఖ దొరుకుతుంది. ఆ లేఖలో డబ్బు ఏరహస్యప్రదేశంలో పెట్టుమని ఆదేశింప బడివుంటుందో అక్కడనే పెట్టి వెళ్ళు. ఆడబ్బు మాచేతికందగానే నీ తమ్ముణ్ణి విడిచి పెడుతాం. నువ్వుపోలీసు బలంతో వచ్చి మమ్ములను పట్టు కోవాలని ప్రయత్నం చేస్తే నీ తమ్ముణ్ణేకాదు నిన్నుకూడా చంపేస్తాం. నీతమ్ముడు చచ్చినా సరే అనుకొని నువ్వుమాకు డబ్బు అందజేయని యెడల ఏనాడో ఒకనాడు నీ మేడకు వచ్చి నిన్ను చంపి, నువ్వు అన్యాయంగా సంపాదించి దాచు కొన్న దొంగడబ్బును మేము తీసుకపోతాం... ఊఁ! ఇక నువ్వు వెళ్ళవచ్చు ''

కారు వెళ్ళిపోయింది.

దొంగలు ప్రేమసాగర్ రావు కండ్లకు బట్ట కట్టి అడవిలో చాలా దూరం తీసుక వెళ్ళారు. అక్కడ ఒకచోట పెద్దకొండ వుంది. కొండపైన ఓచోట గుహ వుంది. ప్రేమసాగర్ రావును ఆ గుహలోకి తీసుకవెళ్ళి కండ్లకు కట్టిన బట్టను తీసేశారు.

మరునాడు ప్రేమసాగర్ రావును బంధించిన గుహ దగ్గర ఇద్దరు దొంగలు కాపలావున్నారు. మిగిలినవారంతా ఎచ్చటికో వెళ్ళిపోయారు.

ఒక దొంగ శంకరం గుహముందు కూర్చుండి ఏదో ఆలోచిస్తూ గుహ ముందు అటు యిటు తిరుగుతున్నాడు. అతణ్ణి అకస్మాత్తుగా ఓపాము కాటువేసింది. అతడు ' అబ్బా ' అని మూలగానే పుస్తకము చదువుకొంటున్న శంకరం శబ్దం వినిపించిన వైపు చూచి తక్షణమె పిస్తోలుతో నాగసర్పాణ్ణి కాల్చి చంపాడు. వెంటనే అతడు గుహలోనికి వెళ్ళి మందుల పెట్టెను తీసుకొని వచ్చాడు.

'' డాక్టర్ గారూ! ఒకసారి, ఒకసారి బయటకు వస్తారా? '' నాగరాజు బిగ్గఱగా పిలిచాడు.

నాగరాజు పిలుపు వినిపించినా ప్రేమసాగర్ రావు బయటకురాలేదు.

శంకరం గుహలోకివెళ్ళి ప్రేమసాగర్ రావు చేయి పట్టుకొని బలవంతంగా బయటకు తీసు కొని వచ్చాడు.

పాముకాటు వేసిన పాదం పట్టుకొన్న నాగ రాజు ప్రేమసాగర్ రావు వైపు తిరిగి '' డాక్టర్ గారూ! కొద్ది నిమిషాల క్రితమె అక్కడ పడి వున్న ఆ నాగసర్పం నన్నుకాటువేసింది '' అని చెప్పి, పాదముపైనున్న పాము కాటును, చచ్చి పడివున్న పామును చూపించాడు. తర్వాత మందులపెట్టె చూపించి అన్నాడు ఈ మందుల పెట్టెలో రకరకాల మందులున్నాయి. మా డాక్టర్ గారు ప్రస్తుతం ఇక్కడలేరు. మీరు ఇందులో పనికి వచ్చే మందు వినియోగించి వైద్యం చేయండి.''

ప్రేమసాగర్ రావు ఏమీ మాట్లాడలేదు. వైద్యంచేయడానికి పూనుకోలేదు.

నాగరాజు ప్రేమసాగర్ రావు ముఖంలోకి చూస్తూ అన్నాడు '' మీరు ఉచితంగా వైద్యం చేయనక్కరలేదు. ప్రతిఫలం ఇస్తాను ''.

'' వైద్యం చేస్తే ప్రతిఫలం ఇస్తావా? ఎంత నీతివంతునివి...నిజంగా నువ్వు నీతివంతునివే అయితే ఏదో ఉద్యోగం చేస్తూ బ్రతికేవాడివి''.

"ఉద్యోగం చేస్తాను. నిప్విస్తావా? ... మిస్టర్ సాగర్‌రావు ఉద్యోగం కోసం నేనెంత ప్రయత్నం చేశానో నీకు తెలియదు. సామర్థ్యంతో నిమిత్తం లేకుండా లంచాలు ఇచ్చిన వారికి ఉద్యోగాలు దొరికాయి, పరపతి కల వారికి ఉద్యోగాలు దొరికాయి, కాని నాలాంటి వాళ్ళంతా నిరుద్యోగులుగానే మిగిలిపోయారు. మాదళంలో వున్న చాలామంది నిరుద్యోగులే. మాలో చాలామంది మంచి మేధావులున్నారు. వివిధరంగాలలో ఆరితేరినవారున్నారు. నేనొక ఇంజనీరును. ఈ చెట్టుఎత్తు ఎంతో కొలున కుండానే అంచనా వేసి సరిగా చెప్పగలను. ఈ కొండకు ఆ గుట్టకు మధ్య ఎంత దూరముందో చెప్పగలను...కాని నాకు వైద్యం తెలియదు. ఆపెట్టెలో నున్న మందేదో ఇచ్చి నాప్రాణం కాపాడండి".

(సశేషం)


కె. పి. జి. వారి అపూర్వ కానుక!!

K.P.G BANIANS NO 269052 TRADE MARK K.P.G.KNITTING CO.

* రాజు ఇజిప్షిన్ * టిప్‌టాప్ ప్లైన్,
* గోరా ఇజిప్షిన్ * చిల్డ్రిన్
* గోల్డన్ డాలర్ * కె. పి. జి. ఇంటర్‌లాక్

మరియు ఇతర రకాలకు ప్రసిద్ధి చెందిన పేరు

"కె. పి. జి."

K. P. G. Knitting Co.

4/2, Harvey Road :: TIRUPUR-638601


# - విధివంచిత -


రచన :

శ్రీ కాళ్ళ గోవిందరావు.


రాత్రి అయింది. రామాపురం రైల్వేస్టేషన్ నిద్రాదేవి కౌగిట్లో హాయిగా, నిశ్శబ్ధంగా విశ్రాంతి తీసుకొంటోంది!

అన్నిపనులు తనే నిర్వహిస్తున్న స్టేషన్ మాస్టరు రాఘవరావు వస్తున్న నిద్రని ఆవలింతలతో ఎదుర్కొంటూ కుర్చీలో అటూయిటు కదులుతూ తంటాలు పడుతున్నాడు.

సుమారు యాభై సంవత్సరాల రాఘవరావు ప్రస్తుతం ఏకాకి. జీవితంలో ఎన్నో ఢక్కామొక్కీలు తిన్నట్టుగా దర్జాగా దర్పంగా జీవిస్తున్నా అతడి ఏకైక సుపుత్రుడు గోపాల్ కోసం ప్రతిక్షణం-వేయికళ్ళతో నిరీక్షిస్తున్నాడు.

మాట పట్టుదలతో గోపాల్, తండ్రిని ఒంటరివాణ్ణి చేసి ఎటో వెళ్ళిపోయాడు. కొడుకలా తన్ని విడిచివెళ్ళిపోతాడని కలలోనైనా వూహించని రాఘవరావు, గుండే కాదు బ్రతుకే చెరువుగా మారినా, మొండి ధైర్యంతో ఆశగా గోపాల్ కోసం ఎదురు చూస్తూ కాలాన్ని వెళ్ళబుచ్చుతున్నాడు.

ఈ మధ్యనే గోపాల్ యింటికి వస్తున్నట్టుగా ఫ్రమ్ అడ్రస్ లేకుండా తండ్రికి ఒక వుత్తరం వ్రాయడంతో, ఆ వుత్తరాన్ని చూసిన-చదివిన రాఘవరావు నిజంగా కన్న కొడుకుని చూసినట్లుగానే సంబరపడిపోయాడు. ప్రతిరోజు ఆ వుత్తరాన్ని ఒక్కసారైనా చూడందే అతడిమనసు ఒప్పుకొనేది కాదు.

ఆవులింతలకు, చిటికెలకు లొంగని నిద్ర బలం ఎక్కువకావటంతో 'నిద్రకు నేను లొంగను సుమా' అన్నట్టుగా కుర్చీలోంచి లేచి ప్లాట్‌ఫారం వైపు నడవసాగాడు మెల్లగా. మసగ్గా వెలుగుతున్న ఒకేఒక లైటు నేనే రాజునన్నట్లుగా వెలుగుతోంది.

రామాపురం ఏమంత పెద్ద స్టేషనుకాదు. యిప్పు

# తెలివికల దొంగలు

రచన :
శ్రీ రేగులపాటి కిషన్ రావు.

( గత సంచిక తరువాయి )

"నిరుద్యోగుల మీద నాకు సానుభూతివుంది. కాని నిరుద్యోగులు చేయవలసిన పని మాత్రం ఇదికాదు... నీలాంటి గజ దొంగలకు ప్రతిఫలం కాంక్షించి వైద్యం చేయలేను."

నాగరాజు, శంకరం చేతిలోని పిస్తోలు తీసుకొని ప్రేమసాగర్ రావు వైపు గురిపెట్టి "నువ్వు వైద్యం చేయనియెడల నీ ప్రాణం తీస్తాను" అన్నాడు.

"నా ప్రాణాం పోయినాసరే, వైద్యం మాత్రం చేయను. ప్రజలను హింసించే నిన్ను బ్రతికించేకన్న చావడమే మేలు."

"డాక్టర్! చంపుతానని బెదిరిస్తున్నానే తప్ప నీపైన నాకు ఏమాత్రం కోపం లేదు. ప్రజాశ్రేయస్సు కోరే నీవంటే నాకెంత యిష్టమో నీకెలా తెలుస్తుంది.


"తీపి మాటలు చెప్పి నాచేత వైద్యం చేయించుకోవాలను కొంటున్నావు. కాని అది అసాధ్యం."

"డాక్టర్ గారూ! మా ఆశయాలేమిటో మీకు తెలిస్తే మీరిలా అనరనుకుంటాను."

"మీకూ ఆశయాలున్నాయా? శుద్ధఅబద్ధం ధనికులను బెదిరించి డబ్బు రాబట్టుకునే మీరు ఒకరకమైన దొంగలు."

"మీరన్నట్టు మేము దొంగలమే. ఒప్పుకుంటాం. కాని మాకూ ఆశయాలున్నాయి. అది మాత్రం అబద్ధం కాదు... చూడండి డాక్టర్ గారూ! మనదేశంలో మహా ధనవంతులు కొందరైతే, నిరుపేదలు మరికొందరు. ఏపని చేయకుండా హాయిగాకూర్చుండి సర్వసౌఖ్యాలు అనుభవించేవాళ్ళు కొందరైతే, యంత్రాల్లాగా పనిచేసినా కనీస అవసరాలు తీరని నిరుపేదలు మరికొందరున్నారు. నివసించడానికి అందమైన విశాలమైన మేడలు, కూర్చోవడానికి మెత్తని కుర్చీలు - పడుకోవడానికి మెత్తని పరుపులు వేసవిలో సుఖాన్ని పొందడానికి పంకాలు, శీతాకాలంలో హాయిని అనుభవించడానికి వెచ్చనిగదులు, తినడానికి రుచికరమైన ఆహారపదార్థాలు, రకరకాల పండ్లు, చదువుకోవడానికి కావలసినన్ని పుస్తకాలు, ఆడుకోవడానికి రకరకాల ఆటవస్తువులు, స్నానం చేయడానికి స్నానాలగదులు, ఈదడానికి అందమైన, పరిశుభ్రమైన స్విమ్మింగ్ హౌస్‌లు, విహారించడానికి

LPC



ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజి డీప్ వెల్

- జెట్ పంపులు -

రెండుస్టేజి పంపులు ఎక్కువుగా అతిప్రెషర్‌లో సాధారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.

ఎంత లోతైన బావినుంచి అయినా సరే మా మోనోబ్లాకు జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును.


½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

________________ : వివరములకు : ________________

Grams : "NAIDUBROS" Phone : Office : 22409 Works ; 22757

THE EL-P-EM INDUSTRIALS

393, Mettupalayam Road (P.B. No. 1053) COIMBATORE-641002



ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి
" అంతులేని వింతకథ "లో
నరశింహరాజు, మంజుభార్గవి.

పూలతోటలు, పయనించడానికి అందమైన కార్లు, సినీమాలు, షికార్లు ఇంకా ఎన్నో సౌఖ్యాలు దోపిడీదారులు (ధనికులు) అనుభవిస్తున్నారు ... నిరుపేదలు తమ బలహీనమైన శరీరాలను దినమంతా పని చేయడానికి వినియోగిస్తున్నారు. వారు శక్తివంచనలేకుండా పని చేసినా, వారి కనీస అవసరాలు తీరడంలేదు. చాలీచాలనీ పూరి గుడిసెల్లోవుంటూ బాధలు అనుభవిస్తున్నారు. ఎండలో, వానలో, చలిలో-ఎండుతూ, తడుస్తూ, వణుకుతూ పని చేస్తున్నారు. అయినా వారికి కావలసినంత కూడు లభించడంలేదు. గంజి, గటుక, అంబలితో పొట్టలు నింపుకుంటున్నారు. బీదవారి శరీరాలమీద చినిగిన గుడ్డలు తప్ప అందమైన గుడ్డలు కనపడవు. బీదవారి శ్రమశక్తిని ధనికులు దోపిడీ చేసి అనుభవిస్తున్నారు. దీనిని మీరు ఒప్పుకుంటారా ? "

" నువ్వుదొంగవే అయినా సత్యం చెప్పావు. సత్యం చెప్పినందుకు నిన్ను అభినందిస్తున్నాను " ప్రేమసాగర్ రావు నాగరాజు వీపు తట్టుతూ అన్నాడు.

" నేను దొంగను. నువ్వు దొంగతమ్ముడివి ఈ వాదాన్ని అంగీకరిస్తే నిన్ను నేనూ అభినందిస్తాను."

" మా అన్నయ్య దొంగ కాదు. అతడెప్పుడూ దొంగతనం చేయలేదు."

" ఇంజనీర్లకు లంచాలు ఇచ్చి బలహీనమైన కట్టడాలు కట్టించి డబ్బు మిగిల్చుకొని ధనవంతుడైన మీ అన్నగారు దొంగ కాదా ?

(సశేషం)

★

## " ఓ చల్లని రాత్రి "

శ్రీ వెంకటలక్ష్మి ప్రొడక్షన్స్‌వారి " ఓ చల్లని రాత్రి " చిత్రంలో, చంద్రమోహన్, రామకృష్ణ, అల్లురామలింగయ్య, నాగేష్, రావికొండలరావు, మాధవి మొదలగువారు నటిస్తున్నారు.

డైరెక్షన్ : వాసు; కెమెరా : కె. ఎస్. ప్రకాష్; సంగీతం : మహాదేవన్ ; పాటలు - మాటలు : ఆచార్య ఆత్రేయం; నిర్మాత : శ్రీ డి. రామమోహన్‌రావు త్వరలో విడుదల చేయుటకు అహర్నిశలూ శ్రమిస్తున్నారు.

ఎల్లప్పుడూ...
ఎమరాల్డ్ బనియన్లనే ఉపయోగించండి.

TRADE MARK
Emerld
BANIANS
EMERLD KNITTING COMPANY
26, Stanes Rd., 4th St.,
TIRUPUR - 638602
Regd. No. 300188